# చిత్రగ్రహం

విభావరి

ఎంగో కాలంగా తాను ఆర్జించిన వంశ గౌరవం, కీర్తి, ప్రతిష్ఠా, దీంతో మంట కలిసిపోయాయని మండిపడ్డాడు వెంకట్రామయ్య. కొడుకు నరసింహం వ్రాసిన జాబు చేతిలో పట్టుకొని గది అంతా కలయ తిరుగుతున్నాడు. ఆ కోపమంతా, నీళ్ళ బిందెతో అప్పుడే వస్తున్న లక్ష్మమ్మ మీద గుమ్మరించాడు. “చూడు... వెధవ రాతలూ... వీడూ....అడిగినప్పుడల్లా డబ్బులు పంపడానికి అక్కర లేదు గాని యిప్పుడు గావలసి వచ్చింది స్వేచ్ఛ. మనకి చదువులు సరిపడవు....వ్యవసాయంలో పెడితేను బాగోయ్ అంటే.... ఉరిపోసుకొని చస్తానన్నావు....పోనుగో.... మరి....యింకో చూస్తావే....” అంటూ ఆ జాబు ఆమె ముఖాన గిరవాటేసి, కండువా కూడా వేసికోకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు. ముప్పయి ఏళ్ళ కాపురంలో ఇలాంటి ఎన్నో ముచ్చట్లు చూసిన లక్ష్మమ్మ, మెల్లిగా ఆ జాబుతీసి చదువుతూంటే.... ఆమె ముఖం కూడా మారిపోయింది. ఆ కోపంలో చేతిలోని బిందె కూడా జారిపడింది....కొద్ది క్షణాలు గడిచాక తేరుకొని యీసారి జాగ్రతగా అక్షరం తర్వాత అక్షరం యిలా చదివింది.

నాన్నగారికి,

యీసారి కూడ పరీక్షలో పాస్యపోయింది. నేను యిక యింటికి రాదలుచుకోలేదు.

‘నరసింహం’

ఆ మాతృహృదయం మనను పరిపరి విధాలా పోయింది. కొంపతీసి ఏ రైలు కిందో పడి....యిదివరలో తాను విన్న దారుణాలన్ని సజీవంగా కళ్ళకు కన్పిస్తున్నట్టుంది. లక్ష్మమ్మ కన్ను లశ్రుపూరితాలయినాయి. ఆ పూట యింటి దీపాలకి వెలుతురు లేదు....యింట్లో భోజనాలు లేవు.

★

[illegible] లక్ష్మమ్మ. భర్తని పట్నం పంపేదాకా పోరు పెట్టింది. చివరకు, ఓ మూల వస్తున్న కోపం అణచుకుంటూ, పట్నం బయలుదేరాడు వెంకట్రామయ్య. [illegible] నర్సింహం ఉండే గది తాళం వేసి ఉంది. ఇరుగుపొరుగు వాళ్ళను వాకబు చేస్తే, గది ఖాళీ చేశాడని, పెట్టె బేడా అంతా సద్దుకు పోయాడని చెప్పారు. వెంకట్రామయ్య గుండెలో ఎలక్ట్రిక్ రైళ్లు పరుగులెత్తాయి.... ఆటంబాంబులు పేలాయి....ముఖం కళ తప్పింది. యింత మహానగరంలో ఎక్కడని వెతుకుతాడు కొడుకుకోసం. అప్పటికే కాలేజీ హాస్టలువైపు వెళ్ళాడు. పెళ్ళయిన తర్వాత ఖాళీ చేసిన విడిది కొంపలా ఉంది హాస్టలు. యిక లాభంలేదని వెనుదిరిగి యిల్లు చేరుకొన్నాడు. సెంట్రలులో ఉన్నంతసేపూ వెయ్యి కళ్ళతో గాలించాడు. ప్రయాణంలో ఆగిన ప్రతి స్టేషనూ పరిశీలించాడు. తన పిచ్చిగాని, యిక్కడ కళ్ళబడేవాడయితే, తిన్నగా యింటికి రాడూ....ఒక్కడూ వెళ్ళి లక్ష్మమ్మ కళ్ళబడటానికి జంకు వేసింది వెంకట్రామయ్యకి.

★

యింటికి చేరేసరికి లక్ష్మమ్మ తలకట్టు కట్టుకొని పడుకొని ఉంది. పొరుగింటామె శైత్యోపచారాలు చేస్తుంటే ఒకామె కాస్త ఎంగిలి పడమని బతిమాలుతోంది. తప్పు చేసిన వాడిలా, మెల్లిగా వెంకట్రామయ్య నడచి దగ్గరగా వెళ్ళాడు. అలికిడి గ్రహించి లక్ష్మమ్మ తిరిగి చూసింది. మళ్ళీ నీరసంగా కళ్లు మూసికొంది.

వీధి గుమ్మం దగ్గర బండి ఆగడంతో వెంకట్రామయ్య ఆదుర్దాగా వీధిలోకి వెళ్ళాడు. కాస్సేపటికి, వెంకట్రామయ్య, అతని బావమరిది శంకరయ్య కలిసివచ్చారు. తన అక్కగారి స్థితి చూసి అతను బేజారయి పోయాడు.

ఆ రాత్రి భోజనాలయినాక శంకరయ్య, ఉన్నట్టుండి ‘సరళకు యింకో సంబంధం చూదాం, బావా....’ అన్నాడు!

“ఆ....అలాగా” అన్నాడేగాని వెంకట్రామయ్య తన చెవులను తానే నమ్మలేకుండా ఉన్నాడు.

“చూడు బావా....చదువయితే గాని వాడు ఒప్పుకోడూ....పోనీ అని చూస్తే యీసారి కూడ గట్టెక్కించలేదు....” అంటూ శంకరం, ఒక కాగితం అందించాడు. అది నరసింహం రాసిందే....

యింట్లో చూస్తే వాత్తిడిగా ఉంది.... వెంకట్రావుకే స్థిరపరిచాము....మీరందరూ రావాలి....మళ్ళీ నేను వస్తా....అంటూ

## మర్యాద

ఎన్నికల సందర్భంలో ఒక ప్లాట్‌ఫారంలో ఒక ఉపన్యాసకుడు ఉపన్యసిస్తూ, ఊరి పెద్ద రావటం గమనించి...

ఉపన్యాసకుడు: అయ్యా, కరణంగారూ స్టేజి దగ్గరకు దయచేయండి?...

కరణం: ఫరవాలేదు నాయనా, నా కక్కడే నిద్రపట్టుతుంది...

★

## మాటకు మాట

ఒకడు: ఏమయ్! నీ వైద్యమైనా కోతికి ఉపకారం చేశావా?

మంగలి: లేదండి! అయినా తమరు మీద ప్రయోగించి చూస్తాను.

— శ్రీ ఎల్. శివకుమార్

శంకరం అనే మాటలు శూలాలుగా గుచ్చుకుంటున్నాయి వెంకట్రామయ్యకు.

★

సరళ పెళ్ళి మాటాడితేనే శంకరయ్యా సతమతమవుతూంటే, సరళ తన బావను తలుచుకొని కుమిలిపోతోంది. ట్నం పెళ్ళి చదువు సంకేతమాత్రం. పరిస్థితి యథాతథంగా ఏసరి బావ రాకపోయేదూ....అవసరమయితే అనుక్షణమూ అసహ్యించుకొందో.... ఆ వెంకట్రావుతో నా తన పెళ్ళి. ఒక మూల కన్నతండ్రి మమతా....బావని గురించి బెంగా.... వెంకట్రావుతో పెళ్ళి....యివి సరళకు పీడని సమస్యలుగా పరిణమించాయి. యిక చేసే గత్యంతరం లేక అలా దుఃఖిస్తూనే బావ ఫోటో ముందు తల వాల్చి నిద్రపోయిందా నాడు.

★

ఆనాడు తెల్లవారింది. కాని సరళకు తన బతుకే తెల్లవారింది. పెళ్ళికొడుకు వెంకట్రావు, చాల హుషారుగా ఉన్నాడు. వెంకట్రావు, నరసింహం అన్నదమ్ముల బిడ్డలయిన చుట్టరికం కంటే స్నేహంపాలు జాస్తి. కాని నరసింహం సంగతిని విచిత్రంగా తప్పించి మాట్లాడుతున్నాడు. పని కట్టుకొని వెంక




"చూడీ వెధవరాతలు" అన్నాడు వెంకట్రామయ్య

ట్రామయ్యని పలకరించాడు. వెధవ పరీక్ష పోతే మాత్రం.... దేశాలు వదిలిపోవాలా!

ముహూర్తం సమీపిస్తోంది.... సరళ పీట మీద కూర్చుంది. బండబారిన మెదడుతో ఆలోచనా శూన్యమయి ఉంది.... పురోహితుడు ఏకధాటిగా మంత్రాలు చదివేస్తున్నాడు.... మేళతాళాలు జోరెక్కించాయి.

సరిగా మంగళసూత్రధారణ సమయంలో కూడిపడ్డట్టుగా వచ్చాడు నరసింహం. నరసింహాన్ని చూడగానే వెంకట్రావు ప్రాణాలు పైకిపోయాయి.... ముఖంలో నెత్తురు లేదు— లక్ష్మమ్మగారికి పోయిన ప్రాణాలు లేచి వచ్చాయి. "వచ్చావా.... నాయనా" అంటూ ఏడుస్తున్నారు. నరసింహం కొంచెం తెల్లబోయి "ఛా....ఏమిటమ్మా యిదీ....అయినా మీ రెక్కడికి కెందుకొచ్చారూ....చేసిన అవమానం చాలక యింకా పదదామని వచ్చారా".... అంటూంటే వెంకట్రామయ్యకు ఏమీ అర్థం కాలేదు....

"వెధవ పరీక్ష....పోతేమాత్రం....దేశాలు పోతానని జాబు రాస్తావుట్రా....అయినా యీ చదువు లొద్దని నేనంటూనే ఉన్నాను" అన్నాడు.

"పరీక్ష పోవడ మేమిటీ....ఎవరిదీ" అన్నాడు తెల్లబోతూ నర్సింహం.

"ఎవరి దేమిటీ....నీదే."

"ఆ.... నాదా.... బాగుంది పరిహాసం. అసలు మా సెంటరులో ప్యాసయిందే ముగ్గురు. అందులో నేనూ ఒకడిని" అంటుంటే, శంకరయ్యా, వెంకట్రామయ్యా.... ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. "రిజల్ట్సు తెలియగానే....కొందరం కొత్త కెనాల్ ఎక్స్‌కర్షన్ వెళ్ళాము. అందుచేత జాబు రాయలేదు. హఠాత్తుగా చెప్పి ఆశ్చర్యపరుద్దామనుకున్నాను....అన్నట్టు.... పాపం.... వెంకటరావేడీ.... అతని పరీక్ష యీసారి కూడా పోయింది" అన్నాడు నరసింహం.

వెంకట్రామయ్యకు జరిగినది కొంచెం అర్థమయింది. వెనక్కి తిరిగి చూశాడు వెంకట్రావుకోసం.... కాని పీటలమీద వెంకట్రావు లేడు.... ఆ ముహూర్తంలోనే సరళా నర్సింహం వివాహం జరుగుతూంటే, శంకరయ్యకు ఒక సినిమాయో, కలో చూస్తున్నట్టనిపించింది. ★

## ఏం చూచి...

"అమ్మా పాపాయి స్వర్గం నుంచి వచ్చిందా అమ్మా" అని అడిగాడు చిన్న కొడుకు తల్లిని.

"అయితే అయుండవచ్చు. దేనికి?"

"అటువంటి అందమైన స్వర్గంనుంచి యిటువంటి స్థలంలోకి రావటం—" అన్నాడు కొడుకు.